జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 26 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 3







# మిస్ టీన్ ఇండియా గ్రాండ్ ఫినాలేగా భద్రాద్రి బాలిక ప్రీతి యాదవ్

- పానీపూరి అమ్మే వ్యక్తి కుమార్తెకు దక్కిన అరుదైన అవకాశం
- తల్లి కలను నెరవేర్చిన కుమార్తె

**భద్రాచలం, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి :** దేశంలో మోడలింగ్ రంగంలో అత్యంత కఠినమైన ఎంపికల్లో ఒకటైన మిస్ టీన్ ఇండియా గ్రాండ్ ఫినాలే పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచిన అరుదైన భాగ్యం భద్రాచలంకే దక్కింది. రాజస్థాన్ రాష్ట్రంలో ఈ నెల 19 నుంచి 21 వరకు జరిగిన ఫరెవర్ మిస్ టీన్ ఇండియా గ్రాండ్ ఫినాలే పోటీల్లో మిస్ టీన్ ఇండియా గ్రాండ్ ఫినాలేగా భద్ధాద్రి బాలిక ప్రీతి యాదవ్ నిలిచారు. బాలిక ప్రీతి భద్రాచలంలోని ఓ ప్రయివేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. తండ్రి ప్రకాష్ యాదవ్ చర్ల రోడ్డులో పానీపూరి బండి నడుపుతూ జీవనం సాగిస్తుండగా తల్లి యాదవ్ రేనుకు మోడలింగ్ రంగంపై అనుభవం ఉండటంతో ఆమె తన కుమార్తెను ఈ పోటీలకు సిద్ధం చేస్తూ వచ్చింది. ఏడాది కాలంగా వివిధ దశల్లో జరిగే ప్రతి ఎంపిక పోటీలకు కుమార్తెను సిద్ధం చేస్తూ చివరకు తన కలను తన కుమార్తె రూపంలో నిజం చేసుకుంది. మిస్ టీన్ ఇండియా గ్రాండ్ ఫినాలేగా ఎంపిక పోటీల ప్రక్రియ ఏడాది క్రితమే ఆన్ లైన్ లో మొదలైంది. తొలి దశలో ఆన్ లైన్ లో మిస్ టీన్ ఇండియా గ్రాండ్ ఫినాలే పోటీల్లో పాల్గొనే బాలికల ఎంపిక కోసం కమిటీ వారు దరఖాస్తులను ఆహ్వానించగా 10,0000 మంది దేశవ్యాప్తంగా దరఖాస్తులను పంపారు. వీరిలో అత్యంత ప్రతిభావంతులైన వారికి ఆడిషన్లు గ్రూమింగ్, మూల్యాంకనాలు ఇలా వివిధ దశల్లో వడపోత అనంతరం 101 మందిని బాలికలను ఈ పోటీలు నిర్వహించే రాజస్థాన్ లోని జైపూర్ లోని రాయల్ ఆర్చిడ్, జైపూర్ మరియు అధికారిక స్టూడియోలతో సహా ప్రీమియం వేదిక నిర్వహించారు. ఈ పోటీల్లో అందం, విశ్వాసం, ప్రతిభ, సామాజిక అంశాలపై ఉద్దేశ్యాన్ని జాతీయ వేదికపై పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో చివరగా ప్రీతి యాదవ్ టైటిల్ హోల్డర్ గా నిలిచారు. అలాగే గ్రాండ్ ఫినాలేలో ఫరెవర్ మిస్ టీన్ తెలంగాణ 2025 కిరీటాన్ని పొందింది. ప్రీతి యాదవ్ ప్రయాణం ఆమె దయ, విశ్వాసం, తెలివితేటలు మరియు బలమైన ఉద్దేశ్య భావన ప్రత్యేకంగా నిలవడంతో దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన కిరీటంను చిన్నారి ప్రీతి కైవసం చేసుకొని తెలంగాణ రాష్ట్రంకు జాతీయస్థాయి గుర్తింపును తెచ్చి పెట్టారు. జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై మహిళలు ప్రకాశించేలా ప్రీతి యాదవ్ కొనసాగనున్నారు. ఫరెవర్ మిస్ టీన్ తెలంగాణ 2025 కిరీటాన్ని పొందినందుకు ప్రీతి యాదవ్ ను భద్రాద్రి ప్రముఖులు అభినందనలతో ముంచెత్తుతన్నారు.

## సీతాయిగూడెంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క
- అన్నిమతాలను గౌరవిస్తున్నాం - ఎమ్మెల్యే జారె



**ములకలపల్లి, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:** మండలంలోని సీతాయిగూడెం గ్రామంలో క్రైస్తవ సోదరులు నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు ధనసరి సీతక్క(అనసూయ) స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు అందరినీ కలిపే కార్యక్రమాలని ప్రతి పండుగ వలన గ్రామాల్లో ఐక్యత స్నేహం పెరుగుతాయని అన్నారు. ప్రభుత్వం పేదల అభివృద్ధికి అనేక పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు మాట్లాడుతూ అన్ని మతాలను గౌరవిస్తున్నామన్నారు. ములకలపల్లి మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరశురామావతారంలో... భద్రాద్రి రామయ్య

### నేడు నిజరూపంలో స్వామివారి దర్శనం



**భద్రాచలం, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి :** భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారిని పరశురామాన తారంలో అలంకరించారు. తొలుత గర్భగుడిలో సుప్రభాత సేవలు నిర్వహించి ఆరాధన ఇచ్చారు. పరశురామావతారంలో

మిగతా 2 లో... ▸

## రెండు ఐఈడి బాంబుల నిర్వీర్యం

**చర్ల, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలో గురువారం దళాల అప్రమత్తత కారణంగా, 20 కిలోలు , 05 కిలోల బరువున్న రెండు ఐ ఈ డి లను భద్రతా దళాలు అక్కడికక్కడే స్వాధీనం చేసుకుని నాశనం చేశారు. ఏరియా సెర్చ్ ఆపరేషన్ కింద భద్రతా దళాలు నిర్వహిస్తున్న మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ సమయంలో ఎఫ్ ఓ బి కండ్లపర్తి-2 నుండి సి ఆర్ పీ ఎఫ్ 214 బెటాలియన్ బృందం ఆ ప్రాంతంలో పెట్రోలింగ్ శోధన ఆపరేషన్ కోసం బయలుదేరింది. ఆపరేషన్ సమయంలో మందుపాతర నిర్మూలన సమయంలో సి ఆర్ పీ ఎఫ్ 214 బెటాలియన్ యొక్క బి డి డి బృందం 20 కిలోలు , 05 కిలోల బరువున్న రెండు ఐ ఈడి లను స్వాధీనం చేసుకుంది. దీనితో పాటు నల్ల టార్పాలిన్ లో చుట్టబడిన కంటైనర్ నుండి 110 కాటన్ బాంబులు (పటాకులు) కూడా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న రెండు ఐ ఈ డి లను భద్రతా నిబంధనలను అనుసరించి సి ఆర్ పీ ఎఫ్ 214 బెటాలియన్ కు చెందిన బి డి డి బృందం అక్కడికక్కడే విజయవంతంగా నిర్వీర్యం చేసారు .భద్రతా దళాల అప్రమత్తత సత్వర చర్యల కారణంగా మావోయిస్టుల కుట్రలు భగ్నం చేయబడ్డాయి అని అధికారులు అన్నారు.


20 KGs Steel container

## నిఘా నేత్రాల ఏర్పాటుకు టి ఎన్ ఆర్ ట్రస్ట్ లక్ష విరాళం



**ములకలపల్లి, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:** మండలంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిఘా నేత్రాల ఏర్పటు చేయటానికి టి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు గురువారం స్థానిక ఎస్సై మధుప్రసాద్ కు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నరాటి ప్రసాద్, తాండ్ర చిట్టిబాబు, కొదుమూరి పుల్లారావు, పురేటి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పరశురామావతారంలో భద్రాద్రి రామయ్య

(మొదటి పేజీ తరువాయి...)



అలంకరించిన స్వామివారిని బేడా మండపంలో కొలువు దీర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మేళతాళాలు, భక్తుల కోలాటాల నడమ ఊరేగింపుగా తీసుకొచ్చి మిథిలా స్టేడియం వద్ద కొలువుదీర్చి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం తిరువీధి సేవ ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**నేటి రామావతార విశిష్టత**

వైకుంఠ ఏకాదశీ ఉత్సవాల్లో భాగంగా భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారు శుక్రవారం తన నిజరూపమైన రామావతారంలో దర్శనమివ్వనున్నారు. వ్యక్తిగత సౌఖ్యాలకన్న ధర్మాచరణయే ఉత్త మమైనదని అదే శాశ్వతమైనదని భావించి, పరిపూ క్షమైన మానవుడు ఎలా ఉండాలో ఆచరించి చూపించిన ఆదర్శ పురుషుడు, మర్యాద పురుషోత్త ముడు, మూర్తీభవించిన ధర్మ స్వరూపుడు శ్రీరామ చంద్రుడు. సూర్యగ్రహ బాధలున్నవారు రామాన తారాన్ని దర్శించటంవల్ల ఆ బాధల నుంచి విముక్తి పొందుతారని పండితులు చెబుతున్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ (టౌన్),డిసెంబర్ 25(ప్రజా జ్యోతి ):** (పెద్దమ్మగుడి )దేవస్థానములో గురువారాన్ని పురస్కరించుకుని అమ్మవారికి ఘనంగా సువర్ణ పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు.దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవంగా పుష్పార్చన చేపట్టారు.ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి హారతి,మంత్ర పుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్దమ్మతల్లిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి సభ్యులు పెండ్లి రామిరెడ్డి,చెవుగాని పాపారావు,చెనిగారపు శ్రీనివాసరావు,దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలలో ఓడినంతమాత్రాన శత్రుత్వం పెంచుకోవద్దు


### భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ వెల్లడి



**భద్రాచలం, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి :** క్రీడలు అనేవి స్నేహపూర్వకంగా ఆడాలని కానీ క్రీడలలో ఓడినంతమాత్రాన శత్రుత్వం పెంచుకోవద్దని స్నేహభావంతో కలిసి ఉండాలని గిరిజన మ్యూజియం ఆధ్వర్యంలో నిర్వహించిన అవుట్డోర్ బ్యాట్మెంటన్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియం ఆధ్వర్యంలో అవుట్డోర్ సెటిల్ బ్యాట్మెంటన్ క్రీడలు ముగింపు సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు ప్రకటించిన ప్రకారము నగదు బహుమతితో పాటు మెమొంటో ప్రశంసా పత్రం అందించారు. షటిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ మొదటి విజేతలు కుంజా సురేష్‌కుమార్ మరియు ఫోడే శ్రీను 8000 రూపాయలు, రెండవ విజేతలు తాటి పవన్ & సాయి 6000 రూపాయలు, మూడవ విజేతల కిరణ్ & లక్ష్మణ్ 4000 రూపాయలు, చతుర్ధ విజేతలు హరీష్ అండ్ పార్ట్నర్ 2000 రూపాయలు అందించడం జరిగిందని అన్నారు. ట్రైబల్ మ్యూజియంలో క్రీడలతో పాటు త్వరలో వివిధ పాఠశాల విద్యార్థుల చేత కల్చరల్ వీకెండ్ ప్రోగ్రామ్స్ నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. అవుట్డోర్ బ్యాట్మెంటన్ క్రీడలు విజయవంతం అవ్వడానికి సహాయ సహకారాలు అందించిన స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాల్ రావు, నాగేశ్వరావు,రాంబాబు, ముత్తయ్య, బట్టా హరికృష్ణ అలాగే నిర్వాహకుల వెంట ఉండి ఎంతో అమూల్యమైన సమయాన్ని కేటాయించిన గొంది వెంకటేశ్వర్లు, డాక్టర్ విజయరావు, డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ మల్లేశం, రాజా రమేష్ బ్రదర్స్ బాలకిరణ్ ,( బి కే ) వరుణ్ నాగరాజ్ ,సంతోష్, ఆనంద్ బాబు, ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియం భద్రాచలం సెటిల్ బ్యాట్మెంటన్ ఆర్గనైజింగ్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. బెస్ట్ ప్లేయర్ అవార్డు అందజేసిన బికే స్పోర్ట్స్ భద్రాచలం వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మానవాళికి శాంతి సందేశం అందించిన యేసుక్రీస్తు

### క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు అంజి





**ములకలపల్లి, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి :** మండలంలోని రామాంజనేయ పురం ములకలపల్లి గ్రామాలలోని ప్రార్థన మందిరాలలో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి పాల్గొని క్రైస్తవ సహోదారులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కత్తిరించి విశ్వాసులు అందరికీ క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశం అందించిన ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా వేడుకలలో పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ క్రీస్తు జననం మానవాళికి అందించిన శాంతి సందేశం క్రీస్తు మార్గంలో నేడు ప్రజా ప్రభుత్వం అన్ని కులాలకు మతాలకు వర్గాలకు ప్రజాపాలన అందిస్తుందని ఈ ప్రభుత్వానికి యేసు ఆశీర్వాదాలు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ములకలపల్లి సర్పంచ్ కొర్సా చంద్రలేఖ ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు వార్డు సభ్యులు ముదిగొండ శీను, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఈర్ల సంజీవ్, కాంగ్రెస్ నాయకులు వల్లెపు మహేష్, మాజీ వైస్ ఎంపీపీ గోలి రమణ, అడ్వకేట్ గోలి సందీప్, సాంబ, పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి



**ములకలపల్లి, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి :** మండల పరిధి ముకమామిడి గ్రామ పంచాయతీలో మొగరాలగుప్ప గ్రామాల్లో గురువారం జరిగిన ప్రార్ధన మందిరాలలో క్రిస్మస్ వేడుకలలో మూకమామిడి పంచాయతీ సర్పంచ్ కోర్సా ఆదిలక్మి పాల్గొని కేక్ కత్తిరించి క్రైస్తవ సహోదారులకు అందరికీ క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రిస్మస్ అంటే ప్రేమ శాంతి సంతోషాలను నింపే పండగనీ క్రైస్తవులు సంతోషాల నడుము క్రిస్టమస్ వేడుకలు జరుపుకోవాలని అన్నారు. ఏసుక్రీస్తు దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని క్రీస్తును ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాస్టర్ బైట ప్రసాద్,కుర్సం సుభాకర్ రావు,పరిచారకులు సున్నం శీను,కుంజా హేబెలు,కీసరి జేమ్స్ పోడియం మెసెక్,సంఘ పెద్దలు ఏసుదాసు కీసర ఆకుల,కీసరి ఏషియా,కొండ్రం శ్రీరాములు,కొండ్రం రహేలు యాకోబు,కోర్సా డానియల్,కీసరి పెద్ద వెంకటేష్,శేఖర్ బాబు వెంకటేష్ సర్వేశ్వరావు బయట ఆమోస్ వినోద్ నగేష్ పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి




**ములకలపల్లి, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని గ్రామీణ వైద్యులు నాగరాజు నివాసంలో గురువారం క్రిస్మస్ వేడుకల్లో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రిస్మస్ అంటే ప్రేమ శాంతి సంతోషాలని నింపే పండగని క్రైస్తవులు సంతోషాల నడుమ క్రిస్టమస్ వేడుకలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతనేని అమర్నాథ్, చెన్నయ్య, శనగపాటి సీతారాములు , కరటూరి కృష్ణ, నాగళ్ళ వెంకటేశ్వరరావు, మంగపతి, శేషగిరి, సాక్షి శివ, శీను, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం





**టేకులపల్లి,డిసెంబర్25,ప్రజాజ్యోతి:** మండలంలోని సులానగర్ గ్రామపంచాయతీ లోని ఆర్సియం చర్చి ఫాదర్ మార్నెని అర్లయ్య ఆధ్వర్యంలో చర్చిలో క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్ని, క్రైస్తవ సోదర,సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని,క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.శాంతి,ప్రేమకు ప్రతిరూపం క్రిస్మస్ పండుగ అన్నారు.ప్రేమ భావాన్ని,సేవాతత్పరతను,క్షమా గుణాన్ని,బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతుల తో ఉండాలని క్రిస్మస్ పర్వదినాన్ని అందరూ కూడా ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోరం సురేందర్,సులానగర్ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ ఉండేటి చెన్నయ్య,కాలే ప్రసాద్ రావు,అజ్మీర శివ, ఉండేటి బసవయ్య,అంతోటి నాగేశ్వరరావు,అంతోటి రాకేష్, చర్చి సంఘ పెద్దలు,యువత, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న - ఎమ్మెల్యే కోరం







**టేకులపల్లి,డిసెంబర్25,ప్రజాజ్యోతి:** మండలంలోని ప్రేగల్లపాడు గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి గుడిలో విగ్రహ ప్రతిష్ఠాపన దినోత్సవాన్నిపురస్కరించుకోని భక్తి శ్రద్ధలతో నిర్వహించినఅన్నదాన మహోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించిన,కార్యక్రమానికి నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య – లక్షి దంపతులు స్వామి దర్శనం చేసుకొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రాజేందర్,ప్రేగల్లపాడు సర్పంచ్ కోరం హనుమంతు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు లక్కినేని శ్యాంబాబు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉమ్మడి పెగల్లపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవ వేడుకల ర్యాలీని జయప్రదం చేయండి

- పూర్వ విద్యార్థి కమిటీ పిలుపు



**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):** ఈ నెల 28న జరగనున్న తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల,కిన్నెరసాని డ్యాం సైట్ స్వర్ణోత్సవ (గోల్డెన్ జూబ్లీ) వేడుకలను విజయవంతం చేయాలనే లక్ష్యంతో ఈ రోజు 26న నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలని పూర్వ విద్యార్థి కమిటీ పిలుపునిచ్చింది.ఈ సందర్భంగా నల్లాన్ చక్రవర్తుల చక్రవర్తి,యస్కె ఖాదర్,రమేష్ రెడ్డి, శ్రీనివాసకుమార్ (పూర్వ ఉపాధ్యాయులు),రవి రాథోడ్,పీక్ల, పడిగా సత్యనారాయణ,వాసం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు,బోధన–బోధనేతర సిబ్బంది అందరూ కలుసుకునే అపూర్వ సందర్భం ఈ స్వర్ణోత్సవం అని వారు పేర్కొన్నారు.ర్యాలీ నిర్వాహకుల్లో ఒకరైన తేజావత్ హరిలాల్ మాట్లాడుతూ, కిన్నెరసాని గురుకులం 50 ఏళ్ల పండుగ ఎలాంటి ఆటంకం లేకుండా ఘనంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ నేపథ్యంలో దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట గ్రామం నుంచి ఇల్లందు మండలం భూపేశ్‌నగర్ గ్రామం వరకు సుమారు 100 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించి చైతన్యం తీసుకొచ్చినందుకు పాల్గొన్న వారందరిని అభినందించారు.ఈ కార్యక్రమంలో రమేష్ రాథోడ్,భూక్య మహేష్,ధారవాత్ వెంకన్న, రాజేష్,అశోక్,కత్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ కుంజా వినోద్

**ములకలపల్లి, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామ పంచాయతీలో ఉన్న రేగులకుంట, జగన్నాథపురం సీయోను ప్రార్థనా మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ ఈ వేడుకల్లో స్థానిక సర్పంచ్ కుంజా వినోద్ పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏసుక్రీస్తు అందించిన శాంతి, ప్రేమ, క్షమా భావాల సందేశం సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని అన్నారు. క్రీస్తు దయతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బజ్జూరి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు మిడియం నారాయణ, కూరం రామకృష్ణ, సోయం బోడప్ప, బైట పొట్టప్ప, కుంజా శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## తేగడలో క్రిస్మస్ వేడుకలు

- పాల్గొన్న తేగడ సర్పంచ్ జమ్ముల మురళీకృష్ణ





**చర్ల, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం తేగడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా జమ్ముల మురళీకృష్ణ పదవి బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి క్రిస్టమస్ పండుగ కావడంతో గ్రామంలోని ప్రార్థనా మందిరాలలో ప్రార్థనలు జరుపుకుంటున్న క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపి వారికి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ మానవాళికి శుభ సందేశం క్రీస్తు జననం అని అన్నారు. తదుపరి యూత్ నాయకులు పాకలపాటి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధనల ద్వారా సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం ఐక్యత పెంపొందుతాయి అని సాటి మనుషుల పట్ల ప్రేమ దయ కరుణ ప్రేమించు అనే క్రీస్తు మాటలు సదా ఆచరణీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆళ్ల రామారావు పాకలపాటి సత్యనారాయణ రాజు మద్ది లక్ష్మీనరసింహారెడ్డి పొన్నాల సతీష్‌రాజు మురళి నితిన్ నరసింహారావు ఇస్మాయిల్ రవి గిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ ను సన్మానించిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు



**టేకులపల్లి,డిసెంబర్25,ప్రజాజ్యోతి :** మూడో దశలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో టేకులపల్లి మండలం దాసు తండా గ్రామపంచాయతీ లో జనం అధిక మెజార్టీతో భూక్య చందర్ సింగ్ ను గెలిపించడం జరిగింది.గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం నాయకులు నూతన సర్పంచ్ భూక్య చందర్ సింగ్ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు డా.శరత్,డా.సుబేందర్, తెలంగాణ లంబాడి స్టూడెంట్ ఆర్గనైజషన్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ నాయక్, ఉస్మానియా యూనివర్సిటీ జెఎసి నాయకులు చందు, ఎల్ఎస్ఫ్ఐ రాష్ట్ర కన్వీనర్ చంద్రకాంత్, ఇల్లందు నియోజకవర్గ నాయకులు భూక్య ఈశ్వర్, లకావత్ లాలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మల్టీపర్పస్ వర్కర్ మృతి



**టేకులపల్లి,డిసెంబర్25,ప్రజాజ్యోతి:** మండలంలోని కోయగూడెం గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ మలిదు గురవయ్య (60)గుండెపోటుతో మృ తి చెంది న సంఘటన మండలంలో చోటు చేసుకుంది.గురువారం సాయం త్రం గుండెపోటు రావడంతో హాస్పటల్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ గా రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు, గురవయ్య కు ఇద్దరు భార్యలు,ఇద్దరు కొడుకులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు.